


# బీఆర్‌ఎస్‌లో జోరుగా చేరికలు



ధర్మపురి: మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న వివిధ పార్టీలకు చెందిన యువకులు



పెగడపల్లి : మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మద్దులపల్లికి చెందిన నాయకులు

- ఖాళీ అవుతున్న ప్రతిపక్షాలు
- దిక్కుతోచని స్థితిలో ఆ పార్టీల క్యాడర్
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, నవంబర్ 26: ధర్మపురి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. రోజురోజుకూ కాంగ్రెస్, బీజేపీలు ఖాళీ అవుతుండగా ఆ పార్టీల నాయకులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుంచి భారీగా చేరుతున్నారు. ఆదివారం ధర్మపురి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ధర్మారం మండలం చామనపల్లికి చెందిన బీజేపీ నాయకుడు ఆవుల శ్రీనివాస్ తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే దొంగతుర్తి గ్రామానికి చెందిన పలువురు యాదవులు, ధర్మపురి మండలం దొంతాపూర్, నేరెళ్ల గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, మున్నూరు కాపు, గౌడ్, యాదవ కులస్తులు భారీగా మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గత కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఒక్కరికీ వివరించాలని పేర్కొన్నారు. మూడోసారి పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల కేసీఆర్ బీమా వర్తింపజేయనున్నామన్నారు. అన్నపూర్ణ పథకం కింద అందరికీ సన్నబియ్యం సరాఫరా, రూ.5016 ఆసరా పింఛన్, దివ్యాంగులకు రూ.6వేలు దశలవారీగా పెంచుతామన్నారు. రైతు బంధు రూ.16 వేలు, సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతీ పేద మహిళలకు రూ.3 వేల ఆసరా పింఛన్, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని వివరించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

పెగడపల్లి, నవంబర్ 26: మండలానికి చెందిన పలువురు కాంగ్రె స్, బీజేపీ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మద్దులపల్లికి చెందిన బీజేపీ గ్రామ అధ్యక్షుడు సాయిల్ల మహేశ్, అలాగే కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పార్టీ నాయకులు కంబాల తిరుపతి, బోడపట్ల అనిల్, కంబాల సతీశ్ తదితరులు మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అలాగే ఐతుపల్లికి చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు మహిళా నాయకురాళ్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత ఓరుగంటి రమణారావు సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు వెల్మ సత్యనారాయణరెడ్డి, గుర్రం తిరుపతిరెడ్డి, సొల్లేటి సంతోష్, కంబాల తిరుపతి, కంబాల మహేశ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పలుమారు ఇందిర, జెరిపోతుల శ్రీనివాస్ తదితరులున్నారు.

## వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి, నవంబర్ 26: కార్తీక మాసం సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో గోదావరి హారతి కార్యక్రమం వైభవంగా కొనసాగుతున్నది. కార్తీక మాసంలో 13వ రోజైన శనివారం లక్ష్మీనర్సింహస్వామివారి ఆలయం నుంచి సాయంత్రం దేవస్థాన సిబ్బంది మేళ తాళాలతో గోదావరి నది వద్దకు చేరుకున్నారు. గోదావరి ఒడ్డున పండితులు గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరికి భక్తిశ్రద్ధలతో హారతినిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, వేద పండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచారి, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నందగిరిలో హెల్పింగ్ హాండ్స్ యూత్ ఏర్పాటు

పెగడపల్లి, నవంబర్ 26: నందగిరి గ్రామంలో ఆదివారం నూతనంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అసోసియేషన్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. యూత్ అధ్యక్షుడిగా సీహెచ్ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా ఎం సంపత్‌కుమార్, ఉపాధ్యక్షులుగా తిరుపతి, శేఖర్, మల్లేశ్, కోశాధికారులగా నారెడ్డి సునీల్‌రెడ్డి, వెంకటేశ్ ఎన్నికయ్యారు. అలాగే అడ్వైజర్‌గా మహిపాల్, కార్యదర్శులుగా మహిపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మీడియా కో ఆర్డినేటర్‌గా రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా మధుకర్, కీర్తన్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, ప్రశాంత్, రాజు, శేఖర్ ఎన్నికయ్యారు.

## రాపల్లి నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన కొప్పుల నందిని

గొల్లపల్లి, నవంబర్ 26: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్, బీజేపీల నుంచి బీఆర్‌ఎస్‌కి వలసలు పెరుగుతున్నాయి. ఆదివారం రాపల్లి గ్రామంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ తనయ నందిని ఆధ్వర్యంలో 50 మంది యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. నల్ల పృథ్వీరాజ్, కక్కర రాజశేఖర్ రావు, కక్కర రంజిత్ రావుతో పాటు వారి అనుచరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యాం, ఎంపీటీసీ మంజుల–రవీందర్ రావు, మాజీ సర్పంచులు రాజమౌళి, బాబు, నాయకులు భూమయ్య, సత్తయ్య, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ వెంకటేశ్‌నేత

### పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత

ధర్మపురి, నవంబర్ 26: తెలంగాణలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ సమర్థవంతమైన పాలన కొనసాగిస్తున్నారని పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో ఆదివారం నియోజకవర్గ స్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నదన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తున్నారని స్పష్టం చేశారు. ఆర్యవైశ్యులకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సముచిత గౌరవం దక్కిందని చెప్పారు. ఆర్యవైశ్యుల హక్కుల సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో ఆర్యవైశ్యుల సంక్షేమం గురించి ఆలోచించే బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్‌ను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్యులు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఈశ్వర్ ఎంతగానో కృషి చేశారని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుంటామన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఈశ్వర్ సతీమణి, ఎల్ఎమ్ కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్‌పర్సన్ స్నేహలతను ఆర్యవైశ్య మహిళలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ద్వారా స్నేహలత చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ అభినందించారు. సమావేశంలో ఏఎంసీ వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కూరగాయల సంతోష్, దేవస్థానం రెనొవేషన్ కమిటీ సభ్యులు గునిశెట్టి రవీందర్, గందె పద్మ, అక్కనపల్లి సురేందర్, ఆర్యవైశ్య నాయకులు రంగ శంకరయ్య, గందె శ్రీనివాస్, చౌడారపు సతీశ్, అక్కనపల్లి మురళి, చాడ బుచ్చన్న, మది కిషన్, రంగ హరినాథ్, పప్పుల శ్రీనివాస్, చాడ కిషన్, కొండ రవీందర్, గునిశెట్టి శ్రీనివాస్, కొండ వినయ్ తదితరులున్నారు.

## కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించండి



పెగడపల్లి: సుద్దపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 26: ధర్మపురి మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కే ఓటు వేయాలని కోరుతూ ఆదివారం పట్టణంతోపాటు పలుగ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ప్రచారం కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి–లక్ష్మణ్, పురాణపు కిరణ్మయి–సాంబమూర్తి, వొడ్నాల ఉమాలక్ష్మి–మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వర రావు, భారతపు మంజుల–గుండయ్య, బాలరాజు తదితరులున్నారు.

పెగడపల్లి, నవంబర్ 26: మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. సుద్దపల్లి, ఏడుమోటలపల్లి, బతికపల్లి, మద్దులపల్లి, ఐతుపల్లి, కీచులాటపల్లి, లింగాపూర్, రాజారాంపల్లి, ఎల్లాపూర్, ల్యాగలమర్రి, నంచర్ల, రాంభద్రునిపల్లి, నందగిరి, నంచర్ల తదితర గ్రామాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### ధర్మారం మండలంలో ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

ధర్మారం, నవంబర్ 26: ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఊరూరా ఎన్నికల ప్రచారం కొనసాగుతుంది. మండలంలోని ధర్మారం, దొంగతుర్తి, రచ్చపల్లి, నంది మేడారం, నర్సింగాపూర్, కొత్తూరు, లంబాడితండా (బీ), పెర్కపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొప్పుల గెలుపొందాలని పూజలు

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టితో గెలుపొందాలని కోరుతూ బీఆర్‌ఎస్‌వై నాయకులు మల్లికార్జున స్వామి ఆలయం, నల్ల పోచమ్మ ఆలయంలో పూజలు చేశారు. కొప్పులు ఈశ్వర్ విజయం సాధించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో పార్టీ యూత్ సభ్యులు కొమ్మ పరమేశ్, దాడి శ్రీనివాస్, సతీశ్, ముక్కెర గణేశ్, కిరణ్, ప్రశాంత్, చరణ్, కుమార్, అఖిల్, అజయ్, సంతోష్, మహేశ్, రాకేశ్, ఈశ్వర్, అజయ్ పాల్గొన్నారు

## పోలీసుల కవాతు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 26 : గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ సూరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ నెల 30న అస్లెంబీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పెట్టుకుని రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు ఆదివారం అంబేద్కర్ చౌరస్తా నుంచి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ కోరారు.

రామగిరి, నవంబర్ 26: సెంటినరీకాలనీలో మంథని సీఐ జీ సతీశ్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈనెల 30న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్స్‌గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో రామగిరి ఎస్సై కటికె రవి ప్రసాద్, మంథని ముత్తారం ఎస్సై మధుసూదన్, మంథని ఎస్సై కిరణ్, రాణి, కేంద్ర సాయు బలగాల సిబ్బంది పాల్గొన్నారు.